ప్రజాజ్యోతి
నిజామాబాద్ కామారెడ్డి
ఆదివారం 30 మార్చి 2025 పేజీలు: 4



## ఎడ్లబండ్ల జాతర ఏర్పాట్లను పరిశీలించిన ఏఎస్పీ

3

# అదనపు కలెక్టర్‌కు ఆత్మీయ పదవి వీడ్కోలు

### జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్




**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 29.** శుక్రవారం రాత్రి కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి ఆత్మీయ వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో గత 10 నెలలుగా పనిచేసిన ఆయన మంచి పేరు సంపాదించుకున్నారని, విధులలో నిబద్ధత కలిగిన వ్యక్తి అని అన్నారు. నాయకత్వ లక్షణాలు కలిగి, ప్రతి పనిలో తనదైన శైలిలో విధులు నిర్వరించేవారని అన్నారు. పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆయురారోగ్యంగ, సామాజిక సేవల్లో పాల్గొనాలని ఆకాక్షించారు.వీడ్కోలు సమావేశం పాల్గొన్న పలు జిల్లాల అదనపు కలెక్టర్లు, ఆర్డీఓ లు, ఆయన బంధువులు, శ్రేయోభిలాషులు

..మిగతా 2లో



### మహిళా సంఘాలకు

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు

### జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 29.** 2024-25 యాసంగి సీజన్ లో వరి ధాన్యం కోనుగోళ్ల పై గ్రామ అధ్యక్షులు, సబ్ కమిటీ, సిబ్బందికి శిక్షణా కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆకాంక్ష మేరకు మహిళా సంఘాల ద్వారా వరి ధాన్యం కొనుగోళ్లకు ఈ యాసంగి సీజన్ లో 183 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతున్నదని, గతంలో జిల్లాలో 27 కేంద్రాల్లో కొనుగోలు చేసిన మహిళా సంఘాలకు ఈ సారి మరో 156 కేంద్రాలు సంఘాలకు అదనంగా 41 శాతం కేటాయించడం జరిగిందని తెలిపారు. మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలనే ఉద్దేశ్యం తో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నాదని తెలిపారు. జిల్లాలో వరి ధాన్యం కోతలు ప్రారంభం అయ్యాయని, కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేసి

..మిగతా 2లో

# ఎమ్మెల్సీ కవిత కాలభైరవ స్వామికి ప్రత్యేక పూజలు



**భారీగా కార్యకర్తలతో ప్రత్యేక పూజలు**
**108 గుమ్మడికాయలపై ప్రతిమలు వెలిగించారు.**
**కామారెడ్డి లో బీసీ రౌండ్ టేబుల్ సమావేశం**
**ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు**

రామారెడ్డి మార్చ్ 29 (ప్రజా జ్యోతి) బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయకపోతే కాంగ్రెస్ బిజెపి నాయకులను గ్రామాల్లో తిరగనివ్వం ఇదే కామారెడ్డి వేదికగా డిక్లరేషన్ చేస్తున్నాం.మాట తప్పితే కాంగ్రెస్,బీజేపీ నాయకులను గ్రామాల్లో తిరగనివ్వం..?అవసరమైతే మేము కూడా ఢిల్లీ వస్తాం.బిజెపి పై పోరాటం చేస్తాం కానీ కాంగ్రెస్ పార్టీ మాత్రం తప్పించుకునే ప్రయత్నం చేయవద్దు? బీసీ బిల్లుల ఆమోదానికి కేంద్రంపై కాంగ్రెస్,బీజేపీలు ఒత్తిడి తేవాలి.గ్రామాల వారీగా కులాల వారీగా బీసీ జనాభా వివరాలు బయటపెట్టాలి.బీసీల జనాభాను తగ్గించి.ఓసీల జనాభాను పెంచిన కాంగ్రెస్ సర్కార్.ఇచ్చిన మాట ప్రకారం ఎంబీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలి. తెలంగాణ జాగృతి,య-ునైటెడ్ ఫూలే ఫ్రంట్ ఆధ్వర్యంలో కామారెడ్డిలో బీసీ రౌండ్ టేబుల్ సమావేశం ముఖ్య అతిథిగా

..మిగతా 2లో



## అదనపు కలెక్టర్‌కు ఆత్మీయ పదవి వీడ్కోలు

**మొదటి పేజీ తరువాయి...**

మాట్లాడుతూ, చంద్రుని కైనా మచ్చ ఉంటుంది కావచ్చు గాని, మచ్చ లేకుండా నిర్భయంగా విధులు నిర్వహించేవారని తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాలు పాటిస్తూ, సకాలంలో బాధ్యతతో పనులు చేసేవారని, క్రింద స్థాయి ఉద్యోగులకు మార్గదర్శకులుగా ఉంటారని తెలిపారు. ఎల్లప్పుడూ మందహాసంతో ఎంతటి పని అయినా అవలీలగా నిర్వర్తించేవారని అభివర్ణించారు. చివరగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, తన విధినిర్వహణలో జరిగిన సంఘటనలు, ఉద్యోగ ప్రస్తానం గురించి వివరించారు. ప్రజల సమస్యలు పరిష్కరిస్తూ, ప్రజా ప్రతినిధుల మన్ననలు పొందానని తెలిపారు. జుక్కల్ నియోజక వర్గంలో ఎన్నికల నిర్వహణ సమయంలోని వివరాలు, ఆ ప్రాంత ఉద్యోగుల పనితనం గురించి వివరించారు. అనంతరం అధికారులు, ఉద్యోగులు, బంధువులు ఆయనను శాలువ,మెమొంటోలు, పూల గుచ్చాలు అందజేసి శు భాకాంక్షలు తెలిపారు. తొలుత శ్రీనివాస్ రెడ్డి దంపతులకు గజమాల తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వి.విక్టర్, సబ్ కలెక్టర్ కిరణ్మయి, వివిధ జిల్లాల అదనపు కలెక్టర్లు, ఆర్డీవోలు,జిల్లా అధికారుల సంక్షేమ సంఘం, తెలంగాణ రెవిన్యూ సర్వీస్ అసోసియేషన్, తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం, తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం, నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం, ఎంపీడీఓ ల సంఘం, తహసీల్దార్లు, పంచాయతీ కార్యదర్శులు, వివిధ సంఘాల ప్రతినిధులు, ఉద్యోగులు, బంధువులు పాల్గొన్నారు.

## మహిళా సంఘాలకు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు

**మొదటి పేజీ తరువాయి...**

అవసరమైన పరికరాలు క్యాలీపర్స్, టార్పాలిన్, తూకం యంత్రాలు, తేమ కొలిచే యంత్రం, తదితర పరికరాలతో పాటు కేంద్రంలో త్రాగునీరు, వేసవి దృష్ట్యా నీడ ఏర్పాటు, ఓ.ఆర్.ఎస్. పాకెట్స్, తదితర ఏర్పాట్లు చేయాలని తెలిపారు. సన్న బియ్యం కు క్వింటాలుకు 500 రూపాయల బోనస్ చెల్లించడం జరుగుతుందని తెలిపారు. రబీ సీజన్ లో వడగళ్ల వానలు పడే ఆస్కారం ఉంటుందని, టార్పాలిన్ లను సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు. 17 శాతం తేమ ఉన్న వడ్లను కొనుగిలించేసుకోవచ్చని, దొడ్డు, సన్నం వడ్లను విడివిడిగా పెట్టాలని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యం ను ట్యాబ్ ఎంట్రీ చేసి మిల్లులకు తరలించాలని, రైతులకు రెండు రోజుల్లో చెల్లింపులు వచ్చే విధంగా ఏర్పాటు చేయాలని అన్నారు. అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాల ప్రకారంగా జిల్లాలోని మహిళలకు ఎక్కువ కొనుగోలు కేంద్రాలు కేటాయించడం జరిగిందని, పురుషులతో సమానంగా కొనుగోళ్లు చేయాలని తెలిపారు. అంతకుముందు వడ్లు కొనుగోళ్లు, కొలతలు వంటి అంశాలపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ రాజేందర్, జిల్లా సహకార అధికారి రామ్ మోహన్, జిల్లా మార్కెటింగ్ అధికారిని రమ్య, అదనపు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి మురళీ కృష్ణ, మహిళా సంఘాల అధ్యక్షులు, ఏపిఎం.లు, సి.సి.లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ కవిత కాలభైరవ స్వామికి ప్రత్యేక పూజలు

**మొదటి పేజీ తరువాయి...**

హాజరైన బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత రౌంట్ టేబుల్ సమావేశంలో ఎమ్మెల్సీ కవిత వ్యాఖ్యలు రాష్ట్ర చట్టసభలు ఆమోదించిన బీసీ బిల్లుల స్థితిపై ప్రభుత్వం ప్రకటన చేయాలి.ఈ బిల్లులను కేంద్రం ఆమోదించడంపై కాంగ్రెస్,బీజేపీ పార్టీలు సమాధానం చెప్పాలి.బీసీల బిల్లులను కేంద్రం ఆమోదించేలా బీజేపీ ఒత్తిడి తేవాలి.కేసీఆర్ నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వేలో బీసీల జనాభా 52 శాతం అని తేలింది.కాంగ్రెస్ చేసిన కుల సర్వే ద్వారా బీసీల జనాభా తగ్గించి.ఓసీల జనాభాను పెంచారు.గ్రామాల వారీగా కులాల వారీగా ప్రభుత్వం జనాభా లెక్కలు బయటపెట్టాలి.డెడికేటెడ్ కమిషన్ నివేదికను ఎందుకు బయటపెట్టడం లేదు ?ఎంబీసీ కులాలకు మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది.ఇంత వరకు ఎంబీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయలేదు ?కామారెడ్డి డిక్లరేషన్ లో కేవలం రాజకీయ రిజర్వేషన్లు పెంచుతామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది కానీ మా పోరాటం వల్ల విద్యా,ఉద్యోగ రంగాల్లో కూడా ప్రభుత్వం బీసీలకు రిజర్వేషన్లను పెంచుతూ చట్టాలు చేసింది.పదేళ్ల బీఆర్ఎస్ పార్టీ హయాంలో బీసీలకు లక్షా 55 వేల కోట్లకుపైగా ఖర్చు చేశాం.కులవృత్తులను బలోపేతం చేస్తుంటే కొంత మంది ఎగతాళి చేశారు.కానీ గత 15 నెలలుగా కులవృత్తులు ఏ విధంగా కుదేలయ్యాయో చూస్తున్నాం.బీసీ నాయకత్వం బలపడడానికి ఐదుగురిని రాజ్యసభకు,8 మందికి ఎమ్మెల్సీ,58 మందికి కార్పొరేషన్ చైర్మన్ల పదవిని ఇచ్చాము.బీఆర్ఎస్ పార్టీ బీసీలకు పెద్దపీట వేసింది.ఉస్మానియా యూనివర్సిటీ వీసీ పదవీ ఎప్పుడూ బీసీ బిడ్డలకు దక్కలేదు.మొట్టమొదటి సారికి రవీందర్ యాదవ్ ను కేసీఆర్ వీసీ నీ చేశారు. అడ్వొకేట్ జనరల్ గా బీసీ బిడ్డ అయిన ప్రసాద్ ను నియమించిన ఘనత కేసీఆర్ ది కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం డబ్ల్యూఎస్ రిజర్వేషన్లు తీసుకొచ్చింది. దాంతో తెలంగాణలో రిజర్వేషన్లు 54 శాతం అమలవుతున్నాయి. రాష్ట్రంలో 50 శాతం పరిమితి మించింది కాబట్టి కామారెడ్డి డిక్లరేషన్ ను అమలు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటం చేశాము.బీసీ డిక్లరేషన్ చేసిన నిజామాబాద్ జిల్లాలోనే ఒక్క బీసీ బిడ్డకు కూడా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే టికెట్ ఇవ్వకుండావంచించింది.అలవిగాని హామీ ఇచ్చి కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేసింది.చరిత్రలో నిలిచిపోయే పనులు చేయాలి కానీ చరిత్ర హీనులుగా మిగలవద్దు ఇచ్చిన హామీ ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించకపోతే కాంగ్రెస్ పార్టీ చరిత్ర హీనులుగా మిగిలిపోతుంది.బీసీ బిల్లులు అసెంబ్లీ ఆమోదించిన తర్వాత కోర్టులకు వెళ్తారా ? లేదా ఢిల్లీకి వెళ్లి ప్రధాని మోదీ పై ఆధారపడతారా మాకు సంబంధం లేదు కానీ 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాల్సిందే.అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు.కానీ ఇప్పటివరకు ప్రధానమంత్రి అపాయింట్మెంట్ ఇవ్వలేదు తెలంగాణలో కంటే ఎక్కువ ఢిల్లీలోనే ఉండే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రధానమంత్రి అపాయింట్మెంట్ ఎందుకు దొరకడం లేదు ?బీసీల విషయం వచ్చేసరికి ప్రధాని అపాయింట్మెంట్ ఎందుకు దొరకడం లేదు ?తమిళనాడులో అమలవుతున్న రిజర్వేషన్ల తరహాలో తెలంగాణలో కూడా అమలు చేయడానికి ప్రధాని మోదీ చొరవ తీసుకోవాలి. 4,500 కోట్లు ఖర్చు చేసి 2011లో నిర్వహించిన కులగలను నివేదికను ఎందుకు బయట పెట్టడం లేదంటే కాంగ్రెస్ వద్ద సమాధానం లేదు.4500 కోట్లు గంగలో పోశారు. కానీ లెక్కలు అయితే బయటకు ఇవ్వలేదు.కులగణన చెయ్యబోమని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం సుప్రీంకోర్టులో అఫిడవిట్ దాఖలు చేసి బీసీలను వంచించింది.తెలంగాణ చట్టసభలు ఆమోదించిన బీసీ బిల్లులను తక్షణమే పార్లమెంటు పాస్ చేయాలి.బీసీ బిల్లులను ఆమోదించడానికి తెలంగాణ బిజెపి ఎంపీ లు పార్లమెంటులో గల మెత్తాలి.రాజకీయ,విద్యా,ఉద్యోగ రంగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయకపోతే కాంగ్రెస్,బిజెపి నాయకులను గ్రామాల్లో తిరగనివ్వబోమని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత హెచ్చరించారు."కాంగ్రెస్ పార్టీ బిసి డిక్లరేషన్ ఎక్కడైతే చేసిందో.అదే కామారెడ్డి వేదికగా డిక్లరేషన్ చేస్తున్నాం.మాట తప్పితే కాంగ్రెస్,బీజేపీ నాయకులను గ్రామాల్లోతిరగనివ్వం.అవసరమైతే మేము కూడా ఢిల్లీ వస్తాం.బిజెపి పై పోరాటం చేస్తాం కానీ కాంగ్రెస్ పార్టీ మాత్రం తప్పించుకునే ప్రయత్నం చేయవద్దు" అని సూచించారు.శనివారం తెలంగాణ జాగృతి,యునైటెడ్ పూలే ఫ్రంట్ ఆధ్వర్యంలో కామారెడ్డిలో నిర్వహించిన బీసీ రౌండ్ టేబుల్ సమావేశంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. "బీసీ బిల్లులు అసెంబ్లీ ఆమోదించి, అప్పగించారు.కోర్టులకు వెళ్తారా.లేదా ఢిల్లీకి వెళ్లి ప్రధాని తో కలిసి మాట్లాడతారా మాకు సంబంధం లేదు కానీ 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాల్సిందే.అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు.కానీ ఇప్పటివరకు ప్రధానమంత్రి అపాయింట్మెంట్ ఇవ్వలేదు. తెలంగాణలో కంటే ఎక్కువ ఢిల్లీలోనే ఉండే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రధానమంత్రి అపాయింట్మెంట్ ఎందుకు దొరకడం లేదు ? బీసీల విషయం వచ్చేసరికి ప్రధాని అపాయింట్మెంట్ ఎందుకు దొరకడం లేదు ?" అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని నిలదీశారు.తమిళనాడులో అమలవుతున్న రిజర్వేషన్ల తరహాలో తెలంగాణలో కూడా అమలు చేయడానికి ప్రధాని మోదీ చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు.రూ. 4,500 కోట్లు ఖర్చు చేసి 2011లో నిర్వహించిన కులగలను నివేదికను ఎందుకు బయట పెట్టడం లేదంటే కాంగ్రెస్ వద్ద సమాధానం లేదని,రూ 4500 కోట్లు గంగలో పోశారు కానీ లెక్కలు అయితే బయటకు ఇవ్వలేదనీ విమర్శించారు. కులగణన చెయ్యబోమని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం సుప్రీంకోర్టులో అఫిడవిట్ దాఖలు చేసి బీసీలను వంచించిందనీ,తెలంగాణ చట్టసభలు ఆమోదించిన బీసీ బిల్లులను తక్షణమే పార్లమెంటు పాస్ చేయాలని డిమాండ్ చేశారు.బీసీ బిల్లులను ఆమోదించడానికి తెలంగాణ బిజెపి ఎంపీ లు పార్లమెంటులో గళమెత్తాలని సూచించారు.రాజకీయ,విద్యా,ఉద్యోగ రంగాల్లో బీసీలకు రిజర్వేషన్లను పెంచుతూ రాష్ట్ర చట్టసభలు పాస్ చేసిన బిల్లును కేంద్ర ప్రభుత్వం ఆమోదించడానికి కాంగ్రెస్,బీజేపీ పార్టీలు ఒత్తిడి తేవాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర చట్టసభలు ఆమోదించిన బీసీ బిల్లుల స్థితిపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటన చేయాలని,ఈ బిల్లులను కేంద్రం ఆమోదించడంపై కాంగ్రెస్,బీజేపీ పార్టీలు సమాధానం చెప్పాలని సూచించారు.కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ద్వారా ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఎంబీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు.కేసీఆర్ నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వేలో బీసీల జనాభా52 శాతం అని తేలిందని,కానీ కాంగ్రెస్ చేసిన కుల సర్వే ద్వారా బీసీల జనాభా తగ్గించి ఓసీల జనాభాను పెంచారని విమర్శించారు.గ్రామాల వారీగా కులాల వారీగా జనాభా లెక్కలు బయటపెట్టాలని,డెడికేటెడ్ కమిషన్ ఇచ్చిన నివేదికను అసెంబ్లీలో ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు.డెడికేటెడ్ కమిషన్ నివేదికను ఎందుకు బయటపెట్టడం లేదు ?అని నిలదీశారు.కామారెడ్డి డిక్లరేషన్ లో కేవలం రాజకీయ రిజర్వేషన్లు పెంచుతామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని,కానీ తమ పోరాటం వల్ల దిగొచ్చిన ప్రభుత్వం విద్యా, ఉద్యోగ రంగాల్లో కూడా బీసీలకు రిజర్వేషన్లను పెంచుతూ వేర్వేరు చట్టాలు చేసిందని తెలిపారు.ఇది తాము సాధించిన విజయమని పేర్కొన్నారు.కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు తీసుకొచ్చిన నేపథ్యంలో తెలంగాణలో రిజర్వేషన్లు 54 శాతం అమలవుతున్నాయని,అంటే సుప్రీం కోర్టు విధించిన 50 శాతం పరిమితి మించిన రీత్యా కామారెడ్డి డిక్లరేషన్ ను అమలు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటం చేశామని వివరించారు. కాగా,పదేళ్ల బీఆర్ఎస్ పార్టీ హయాంలో బీసీల కోసం రూ లక్షా 55 వేల కోట్లకుపైగా ఖర్చు చేశామని గుర్తు చేశారు.కులవృత్తులను బలోపేతం చేస్తుంటే కొంత మంది ఎగతాళి చేశారని,కానీ గత 15 నెలలుగా కులవృత్తులు ఏ విధంగా కుదేలయ్యాయో చూస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.బీసీ నాయకత్వం బలపడడానికి ఐదుగురిని రాజ్యసభకు,8 మందికి ఎమ్మెల్సీ,58 మందికి కార్పొరేషన్ చైర్మన్ల పదవిని ఇచ్చామని,బీఆర్ఎస్ పార్టీ బీసీలకు పెద్దపీట వేసిందని స్పష్టం చేశారు.ఉస్మానియా యూనివర్సిటీ వీసీ పదవి ఎప్పుడూ బీసీ బిడ్డలకు దక్కలేదని,మొట్టమొదటి సారి రవీందర్ యాదవ్ ను కేసీఆర్ వీసీ చేశారని,అడ్వొకేట్ జనరల్ గా బీసీ బిడ్డ అయిన ప్రసాద్ ను నియమించిన ఘనత కేసీఆర్ దని ఎమ్మెల్సీ కవిత తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ అయాచితం శ్రీధర్,కామారెడ్డి జిల్లా మాజీ గ్రంధాలయం సంస్థ చైర్మన్ సంపత్ గౌడ్,ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్,టీఎస్పీఎస్సీ మాజీ సభ్యురాలు సుమిత్రనంద్, మాజీ జెడ్పిటిసి,బాజిరెడ్డి జగన్,మాజీ డీసీఎంఎస్ చైర్మన్ మోహన్,మాజీ జెడ్పిటిసి రాజేశ్వర్ రావు, యునైటెడ్ పూలే ఫ్రంట్ కో కన్వీనర్ బొల్ల శివ ప్రసాద్, జాగృతి నాయకులు నవీన్ ఆచారి,శ్రీధర్ రావు,సంపత్ గౌడ్,నరాల సుధాకర్,చింత మహేష్,యునైటెడ్ పుల్ ఫ్రంట్ నాయకులు, రామారెడ్డి మాజీ ఎంపీపీ దశరథ్ రెడ్డి, ఉమ్మడి మండల మాజీ జెడ్పిటిసి పడిగల రాజేశ్వరరావు, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పడిగల శ్రీనివాస్, కాలభైరవ స్వామి మాజీ చైర్మన్, ఆర్య వైశ్య సత్రం చైర్మన్ గంజి సతీష్ గుప్తా, బుచ్చిరెడ్డి, నర్సారెడ్డి, మైపాల్, పోతునురి ప్రసాద్, రాజేందర్ గౌడ్, రైతు కమిటీ మాజీ కన్వీనర్ నారాయణరెడ్డి, కట్లకుంట సుధాకర్ పటేల్, మండల సీనియర్ నాయకులు జంగం లింగం, గొల్లపల్లి గ్రామ అధ్యక్షుడు రెడ్డి మల్లేష్, మండల సీనియర్ నాయకులు పాల మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.



# దుర్కి గ్రామంలో ఇఫ్తార్ విందు పాల్గొన్న పోచారం ఆగ్రో చైర్మన్





బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి 29. నసరుల్లాబాద్ మండలం దుర్కి గ్రామంలో జమామజీద్ ఆవరణలో మజీద్ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు హాజరైన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి రాష్ట్ర అగ్రోస్ చైర్మన్ శ్రీ కాసుల బాలరాజు ముస్లిం సోదరులకు ముందస్తుగా రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన పోచారం ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీర్కూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీమతి దుర్గం శ్యామల మరియు మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, ముస్లిం సోదరులు.

# అక్రమ ఇసుక రవాణా

## రాజంపేట మూడు ట్రాక్టర్లు స్వాధీనం



రాజంపేట మార్చి 29 (ప్రజా జ్యోతి) రాజంపేట మండలం ఎల్లారెడ్డిపల్లి గ్రామ శివారులో శనివారం తెల్లవారుజామున అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న మూడు ట్రాక్టర్లను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ట్రాక్టర్లు మెదక్ జిల్లాకు చెందినవిగా గుర్తించామని, అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న సమయంలో అటవీ శాఖ అధికారులు దాడి నిర్వహించి పట్టుకున్నారని తెలిపారు. అటవీ శాఖ అధికారి మాట్లాడుతూ, ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేయడం పూర్తిగా చట్ట విరుద్ధం. ఇలాంటి అక్రమ కార్యకలాపాలను కఠినంగా అరికట్టేందుకు చర్యలు తీసుకుంటాం," అని హెచ్చరించారు. స్వాధీనం చేసుకున్న ట్రాక్టర్లను రాజంపేట పోలీస్ స్టేషన్కు తరలించి, కేసు నమోదు చేసి, ఈ అక్రమ రవాణాలో పాల్గొన్న వారిపై విచారణ కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఇటీవల కాలంలో రాజంపేట పరిసర ప్రాంతాల్లో ఇసుక అక్రమ తవ్వకాలు, రవాణా పెరిగిపోతుండటంతో, ఈ దాడికి ప్రాధాన్యత ఉంది. "అక్రమ తవ్వకాల వల్ల భూగర్భ జలాలు దెబ్బతింటున్నాయి. ప్రభుత్వం



కఠిన చర్యలు తీసుకోవాలి," అని స్థానిక రైతులు, గ్రామస్తులు డిమాండ్ చేశారు. జిల్లా వ్యాప్తంగా ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు అధికారులు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, నిరంతర తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ చర్య అక్రమార్కులకు గట్టి హెచ్చరికగా మారిందని అధికార వర్గాలు పేర్కొన్నాయి. ఈ తనిఖీల్లో ఆర్గొండ సబ్-ఇన్స్పెక్టర్ బాలు, సలీం, శ్రీనివాస్, సురేష్, పద్మరావు తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఎడ్లబండ్ల జాతర ఏర్పాట్లను పరిశీలించిన ఏఎస్పీ



మాచారెడ్డి ప్రజాజ్యోతి మార్చి 29. శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి దేవస్థానం చుక్కాపూర్ వద్ద నేడు జరగబోయే ఉగాది పండగ ఎడ్లబండ్ల జాతర జరుగు విషయమై ఏర్పాట్లను పరిశీలించిన కామారెడ్డి ఏ ఎస్ పి చైతన్య రెడ్డి, ఎడ్ల బండ్లు ఆలయం చుట్టూ తిరిగే సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలని ఆలయ అధికారులకు సూచించారు. వీరి వెంట కామారెడ్డి రూరల్ సిఐ రామన్, స్థానిక ఎస్సై అనిల్ కుమార్, మరియు పోలీస్ అధికారులు ఉన్నారు. అనంతరం స్వామివారి దర్శనం ,సన్మాన కార్యక్రమం తీర్థప్రసాద వితరణ, ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో శ్రీధర్ రావు జూనియర్ అసిస్టెంట్ సంతోష్ ఆలయ అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు.



## ఎల్ఐసి ఉద్యోగికి ఘనంగా వీడ్కోలు

కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 29. ఎల్ఐసీలో పాలసీదారులకు విశేష సేవలు అందించి మెదక్ బ్రాంచికి బదిలీ అయిన పి.వెంకటేశం మళ్లీ కామారెడ్డికి రావాలని బ్రాంచి మేనేజర్ కృష్ణమోహన్ అన్నారు. శనివారం సాయంత్రం స్థానిక ఎల్ఐసీ శాఖలో ఏర్పాటు చేసిన సమావేశంలో మేనేజర్ మాట్లాడుతూ పి.వెంకటేశం సేవలను మరువలేనివని,, ఆయనను స్ఫూర్తిగా తీసుకొని మరికొందరు పనిచేసే విధంగా ఆయన సేవలు అందించారన్నారు. ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు సంపత్ కుమార్ , అనిల్ కుమార్ , లియాఫీ నాయకులు టి.మోహన్, నారాయణరావు, ప్రదీప్ జైన్, క్లియా నాయకులు రాజారెడ్డి, అభివృద్ధి అధికారులు మారుతి, క్లాస్ వన్ అధికారులు రాకేష్, శ్రీధర్ తదితరులు సన్మానించారు.




## మాచారెడ్డి పోలీస్ స్టేషన్ తనిఖీ

మాచారెడ్డి ప్రజాజ్యోతి మార్చి 29. కామారెడ్డి ఏ ఎస్పీ చైతన్య రెడ్డి మాచారెడ్డి పోలీస్ స్టేషన్ శనివారం తనిఖీ చేయడం జరిగింది. ఇందులో భాగంగా రికార్డులను పరిశీలించారు. స్టేషన్లో నమోదైన కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం సిబ్బందికి సూచనలు మరియు స్టేషన్ సిబ్బందికి మార్గదర్శకాలు అందించి పరిసరాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి రూరల్ సీఐ రామన్, మాచారెడ్డి ఎస్ఐ అనిల్, మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పదవి విరమణ పొందిన ఎల్ఎఫ్ఎల్హెచ్ఎం నార్యా





**ప్రజా జ్యోతి జుక్కల్ ఆర్సీ మార్చి 29** పిట్లం మండలంలోని పెద్ద రాంపూర్ ప్రాథమిక పాఠశాలలో ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం నార్యా ప్రధానోపాధ్యాయునికి,ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, జెడ్పిహెచ్ఎస్ రాంపూర్ ప్రధానోపాధ్యాయురాలు శ్రీలత విద్యార్థిని విద్యార్థులు ఘనంగా వీడ్కోలు పలికారు. రాంపూర్ ప్రధాన ఉపాధ్యాయురాలు శ్రీలత మాట్లాడుతూ.... వృత్తి పవిత్రమైనదని విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుడి కృషి మరువలేనిది అన్నారు.అంకితభావంతో పని చేసి విద్యార్థులకు, పాఠశాల ప్రగతికి కృషి చేసిన సేవలను కొని ఆడారు.ప్రాథమిక పాఠశాల ప్రస్తుత చార్జ్ తీసుకుంటున్న ఉపాధ్యాయురాలు గంగాజమున వారితో పాటు ప్రాథమిక పాఠశాల సిబ్బంది ఉపాధ్యాయులుపాల్గొన్నారు.



## భక్తి శ్రద్ధలతో కొత్త అమావాస్య

**నాగిరెడ్డిపేట్,మార్చి29(ప్రజాజ్యోతి):**విశ్వ బ్రాహ్మణులకు ఎంతో పవిత్రమైన ఉగాదికి ముందు రోజు వచ్చే కొత్త అమావాస్య పండుగను నాగిరెడ్డిపేట్ మండలంలో విశ్వబ్రాహ్మణులు శనివారం భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. శనివారం విశ్వబ్రాహ్మణులు తమ ఇళ్లలో ప్రత్యేకంగా తమ పనిముట్లను శుభ్రం చేసి పూజ మందిరంలో ఉంచుతారు.అనంతరం కాళికదేవికి ప్రత్యేక పూజలు చేసి పనిముట్లను కూడా పూజిస్తారు. అనంతరం కొత్త గోధుమలు, బెల్లం కానీ చక్కెరతో గాని తయారు చేసిన నైవేద్యాలు సమర్పిస్తారు.ఎల్లకాలం అందరిని చల్లగా కాపాడాలని కాళిక మాతను వేడుకున్నారు. మూడు రోజుల పాటు జరుపుకునే ఈ పండుగను శనివారం ఆయుధ పూజ,ఆదివారం ఉగాది పండుగ,సోమవారం పూర్ణాహుతి అనగా కొత్తగా పనులు ప్రారంభం చేయడం చేస్తారు.

## బైక్ ఢీకొని మహిళా మృతి



**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 29.** కామారెడ్డి జిల్లా కేంద్రంలో శుక్రవారం యాక్సిడెంట్ కాగా చికిత్స పొందుతూ శనివారం మహిళా మృతి చెందిందని కామారెడ్డి పట్టణ సిఐ చంద్రశేఖర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కామారెడ్డి పట్టణం బీడీ వర్కర్స్ కాలనీకి చెందిన వానరాశి గంగమ్మ ( 50 ) భిక్షాటన చేసుకొని జీవనం సాగించేదని, ఆ వ్యక్తి తేదీ 28-3-2025 నాడు రాత్రి సుమారు 7:30 గంటలకు సమయంలో గోదాము రోడ్డు నుండి బీడీ కాలనీకి నడుచుకుంటూ వెళుతుండగా, మార్గమధ్యలో గోదాం ల వద్దకు చేరుకోగానే, ఒక మోటారు సైకిల్ నడిపే వ్యక్తి వేగంగా వచ్చి, రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తున్న గంగమ్మకు టక్కరు ఇవ్వగా, ఆమె యొక్క తలకు, ఇతర శరీర భాగాలకు తీవ్ర రక్త గాయాలు కాగా, స్థానికుల సహాయంతో కామారెడ్డి ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్పించి చికిత్స చేయిస్తుండగా, శనివారం తేదీ 29-3-2025 నాడు ఉదయం 11:30 గంటలకు చికిత్స పొందుతూ చనిపోయిందనీ, ఇట్టి విషయంలో ఆమె సోదరుడైన సమ్మయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, మృతురాలి శవం నీ పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించడం జరిగిందన్నారు. బాధ్యుడైన బండి నడిపే వ్యక్తి పై కేసు నమోదు చేయడం జరిగిందని పేర్కొన్నారు.

## కార్యకర్త కుటుంబానికి ఎమ్మెల్సీ కవిత పరామర్శ



**రామారెడ్డి మార్చ్ 29 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ కవిత మండల కేంద్రంలోని పర్యటనలు భాగంగా జన్మదిన సందర్భంగా కాలభైరవ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మండల సీనియర్ నాయకుడు లేగల మహిపాల్ తల్లిగారు అనారోగ్యంతో ఉన్నారని విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ కవిత కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించి యోగక్షేమాలను తెలుసుకొని వారి కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పరారీలో ఉన్న నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించిన పోలీసులు



**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చ్ 29.** తేదీ 26.03.2025 న పదవ తరగతి పరీక్షలో మాల్ ప్రాక్టీస్‌కు ప్రయత్నించి పరారీలో ఉన్న మరో నిందితుడిని అరెస్టు రిమాండ్ కు తరలించినట్టు జిల్లా ఎస్పీ రాజచంద్ర తెలిపారు. క్రైమ్ నెంబర్ 30, 2025, యు,ఏస్ 318(2),318(3),353(2) బి ఎన్ ఎస్, సెక్షన్ 8 ఆఫ్ తెలంగాణ స్టేట్ పబ్లిక్ ఎగ్జామినేషన్ ( ప్రివరేషన్ ఆఫ్ మాల్ ప్రాక్టీస్ అండ్ యూనిఫైర్ మీన్స్ ) యాక్ట్ - 1997 జుక్కల్ పోలీస్ స్టేషన్లో నమోదైన కేసులో కీలక పాత్ర పోషించిన (6) ఆరుగురిని గతంలో అరెస్టు చేయడం జరిగిందనీ, శనివారం తేదీ 29.03.2025న పరార్ లో ఉన్న మరో నిందితుడు అయినా నయీమ్ ఖాన్ ను అరెస్ట్ చేసి రిమాండ్ తరలించడం జరగుతుంది అని ఆయన తెలిపారు.

### నిందుతుడు వివరాలు:

ఎ 8 -నయీమ్ ఖాన్ తండ్రి ఇస్మాయిల్, వయస్సు: 33 సం, కులము: ముస్లిం, వృత్తి: జనం సాక్షి రిపోర్టర్ (జుక్కల్ నియోజక వర్గ సమస్యలు వాట్స్ యాప్ గ్రూప్‌లో అడ్మిన్) , బిచ్కుంద, మండలం , సీసీఎల్ - 3 ( విల్ బి ప్రొడ్యూస్డ్ బిఫోర్ జువెలెన్ కోర్ట్, ఎ-8 ఉన్న నయీమ్ ఖాన్ జుక్కల్ నియోజకవర్గ సమస్యలు గ్రూపుని క్రియేట్ చేసి దానికి అడ్మిన్ గా వ్యవహరిస్తున్నాడు. 26.03.2025 రోజున పదో తరగతి పరీక్షల్లో మాల్ ప్రాక్టీస్ ప్రయత్నించిన దాని విషయ5 ములో ఎ-7 గంగాధర్ (మన దిన పత్రిక ఎలెక్ట్రానిక్ మీడియా - యుట్యూబ్ చానెల్) వాట్స్ యాప్ గ్రూప్‌లో 5 ప్రశ్నల లీకేజీకి సంబంధించి విషయంలో ఒక క్లిప్‌ను తయారు చేసి జుక్కల్ నియోజక వర్గ సమస్యలు వాట్స్ అప్ గ్రూప్‌లో పోస్ట్ చేశాడు. గ్రూపులో పోస్ట్ ను చూసి కూడా ఎగ్జామ్ నడుస్తున్న సమయంలో దానివలన విద్యార్థులకు వారి భవిష్యత్తుకు ప్రమాదం ఉన్నదని తెలిసి కూడా అట్టి పోస్ట్ ను వైరల్ కావడానికి దోహదపడినాడు. వాట్స్ అప్ గ్రూప్ అడ్మిన్ గా ఉన్న నయీాం అ పోస్ట్ ను వాట్స్ అప్ గ్రూప్ నుండి తొలగించలేకపోయినాడు, వెంటనే పోలీస్ స్టేషన్ కు సమాచారం కూడా ఇవ్వలేదు కావున అతనిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరుగుతుంది. సామాజిక మాధ్యమాలు అయిన ఫేస్బుక్, ట్విట్టర్ ఇంస్టాగ్రామ్, వాట్సప్ గ్రూపులలో ఇతరులకు ఇబ్బంది కలిగే విధంగా, ఒక వర్గానికి కించపరిచే విధంగా ఉన్న, తమకు తెలియని వీడియోలు, ఫోటోలు పోస్టులు చేసిన, వాటిని ఇతరులకు ఫార్వర్డ్ చేసిన ఆ గ్రూపు అడ్మిన్ నీ బాధ్యుడిగా చేస్తూ, ఫార్వర్డ్ చేసిన వారిపైన కేసులు నమోదు చేయబడుతాయి అని తెలిపారు. సోషల్ మీడియా ను చట్ట పరిమితులకు లోబడి వినియోగించాలి తప్ప చట్ట వ్యతిరేకముగా, ఇతరులకు ఇబ్బంది కలిగించే విధముగా ఎవరైనా ప్రయత్నిస్తే చట్టప్రకారం వారిపై కఠిన చర్యలు తీసుకోబడుతాయి అని జిల్లా యస్ పి తెలుపడం జరిగిందన్నారు.



## మండల ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోబిన్ ఖాన్.

**రెంజల్, మార్చ్ 29(ప్రజాజ్యోతి):** “విశ్వవసు నామ సంవత్సర “ ఉగాది పర్వదినం సందర్భంగా మండల ప్రజలందరికీ మరియు సోదరా సోదరీమణులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. నీ నూతన సంవత్సర లో మండల ప్రజల జీవితాల్లో ఆనందం,శ్రేయస్సు, ఆయురారోగ్యాలు, వెల్లువిరి యాలని కోరుకున్నారు. ఈ నూతన సంవత్సరంలో మండల ప్రజలందరి పాడిపంటలు సమృద్ధిగా పండాలని కోరుకున్నారు. ఈ ఉగాది పచ్చడి వివిధ రుచులను మేలవించినట్లుగా ఈ సంవత్సరం మండల ప్రజల అందరి జీవితాల్లో ఆనందం, విజయం,సంతృప్తి, యొక్క సమరస్యపూర్వక కలయికను తీసుకురావాలని కోరుకున్నారు.